Published from : Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizambad, Jangaon, Warangal, Mahboobnagar, Vijayawada, Kurnool, Vizag.

# నోటి దూలను.. తీర్చుకొన్న బీజేపీ

## దేశాన్ని జలగలా పీడుస్తున్న బీజేపీ : సీఎం కేసీఆర్



దేశాన్ని పాలించే పార్టీ కార్యవర్గ సమావేశాలు పెడితే దేశమంతా ఎక్స్‌పెక్ట్ చేస్తది

సరుకు లేదు సంగతి లేదు, సబ్జెక్ట్ లేదు ఆబ్జెక్ట్ లేదు షుష్క ప్రియాలు శూన్య హస్తాలు

బిజెపి కార్యవర్గ సమావేశాలతో దేశానికి ఒరిగింది సున్నా

దేశంలో లక్షల కోట్ల కుంభకోణాలు జరుగుతున్నాయి

ప్రజలందరూ స్వీయ నియంత్రణ పాటించి ప్రమాదాలను ఎదుర్కోవాలి

భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో ప్రగతి భవన్‌లో సమీక్షా సమావేశం



**హైదరాబాద్, జులై 10 (యదార్థవాది) :** ప్రధాని నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వంపై సీఎం కేసీఆర్ విరుచుపడ్డారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ప్రగతి భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ. 'ఈ దేశాన్ని ఓ జలగలాగా పట్టిపీడిస్తున్న భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం. క్రియాహీనమైనటువంటి. నిష్క్రియాపరమైనటువంటి, అవివేకమైన, అసమర్థమైన పాలన కొనసాగిస్తున్న నరేంద్ర మోదీ ఆయన ప్రభుత్వం వారి జాతీయ పార్టీ కార్యవర్గ సమావేశాలు అని హైదరాబాద్‌లో పెట్టారు. ఏమిరా ఏంటే ఏమీ లేదు. ఓ జాతీయ పార్టీ, దేశాన్ని పాలించే పార్టీ కార్యవర్గ సమావేశాలు పెడితే.. దేశమంతా ఎక్స్‌పెక్ట్ చేస్తది. హైదరాబాద్‌లో మనం కాదు.. ఎంటైర్ కంట్రీ ఎక్స్‌పెక్ట్ చేస్తది. గతంలో వాళ్లు సాధించిన విషయాలు ఏకరువు పెట్టి చెబుతరు. ఫలితాలు ఏంటీ ? దేశానికి కలిగిన ప్రయోజనాలు ఏంటీ ? భవిష్యత్‌లో విజన్ ఏంటీ ? ఏం చేయబోతున్నరు జాతీయ కార్యవర్గ సమావేశాల ద్వారా సందేశం ఇస్తరు జాతికి. కానీ, అటువంటిది ఏమీ లేదు. సున్నా. జస్ట్ నథింగ్. ఆ ప్రధాని ఏం మాట్లాడిండో మిగతా2లో..

## బెంగాల్‌లోనే కాదు.. దేశం మొత్తం పూజిస్తుంది

ప్రధాని నరేంద్ర మోదీ



**న్యూఢిల్లీ, జులై 10 (యదార్థవాది) :** దేశంలో కాళీమాత వివాదం తీవ్ర దుమారం రేపిన వేళ ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశ ప్రజలందరికీ ఎల్లవేళలా కాళీ ఆశీర్వాదాలు ఉంటాయని పేర్కొన్నారు. కాళీమాతను బెంగాల్‌లోనే కాదు దేశం మొత్తం పూజిస్తుందని పేర్కొన్నారు. స్వామి ఆత్మస్థానంద శతజయంతి వేడుకల సందర్భంగా మాట్లాడిన మోదీ.. రామకృష్ణ పరమహంస కూడా కాళీమాతను ఆరాధించేవారని పేర్కొన్నారు. స్వామి వివేకానంద ఎంతో గొప్ప వ్యక్తి అయినా.. కాళీమాత పూజ విషయానికి వచ్చేసరికి చిన్న పిల్లాడిలా మారిపోయేవారని తెలిపారు. స్వామి ఆత్మస్థానంద కూడా కాళీమాతను పూజించేవారన్నారు. కాళీమాత తన దృష్టిలో మాంసం తిని మద్యం తాగే దేవత అని టీఎంసీ ఎంపీ మహువా మొయిత్రా చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఓ వివాదాస్పద సినిమా పోస్టర్‌పై స్పందిస్తూ ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే దీనిపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. కాళీమాతను అవమానించేలా మాట్లాడిన మహువాను టీఎంసీ సస్పెండ్ చేయాలని డిమాండ్ చేసింది. ఆమె మాత్రం తన వ్యాఖ్యలపై వెనక్కి తగ్గలేదు. హిందూ ధర్మాన్ని బీజేపీ ఏమైనా లీజుకు తీసుకుందా? కాళీమాతను ఎలా పూజించాలో వాళ్లు చెప్పడమేంటి అని ప్రశ్నించారు. బెంగాల్‌లో సంప్రదాయాలు భిన్నంగా ఉంటాయన్నారు. ఈ నేపథ్యంలో కాళీమాత అంశంపై మోదీ మాట్లాడటం ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే ఆయన సినిమా పోస్టర్‌పై గాని, టీఎంసీ ఎంపీ పేరును గానీ ఎక్కడా ప్రస్తావించలేదు.



## పోడు భూముల దరఖాస్తులకు.. మోక్షం ఎప్పుడు

ఆరు నెలల కింద 3.4 లక్షల దరఖాస్తులు తీసుకున్న సర్కార్

హరితహారం కింద అటవీభూముల్లో మొక్కలు నాటాలని ఫారెస్ట్ ఆఫీసర్లకు టార్గెట్లు

24 జిల్లాల్లోని 10 లక్షలకు పైగా ఎకరాల్లో పోడు భూముల సమస్య

ముఖ్య మంత్రి మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ వామ పక్షాలు టిజేఎస్ కాంగ్రెస్ డిమాండ్

**వరంగల్ బ్యూరో, జులై 10 (యదార్థవాది) :** కాంగ్రెస్, వామ పక్షాలు టి.జే.ఎస్ నాయకులు ఆదివారం హైదరాబాద్‌లో ఆదివాసీ, గిరిజనులు గిరిజ నేతరులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ గిరిజన, మహిళ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్‌కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ అడవిబిడ్డలు సాగు చేసుకుంటున్న పోడు భూములపై రాష్ట్ర సర్కారు మిగతా2లో..

## నియోజకవర్గాల్లో బైక్ ర్యాలీలు

బీజేపీ కోర్ కమిటీ భేటీ ముగిసింది



**హైదరాబాద్, జులై 10 (యదార్థవాది) :** తెలంగాణలో అధికారమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. కేంద్రం సైతం తెలంగాణలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగానే ఆదివారం జరిగిన బీజేపీ కోర్ కమిటీ భేటీ ముగిసింది. ఈ కోర్ కమిటీ భేటీకి తరుణ్ చుగ్, బండి సంజయ్, డీకే అరుణ, ఈటల రాజేందర్ సహా బీజేపీ నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈ నెల 21 నుంచి అసెంబ్లీ నియోజకవర్గాల్లో బీజేపీ బైక్ ర్యాలీలు చేపట్టాలని నిర్ణయించారు. ప్రజల గోస-బీజేపీ భరోసా పేరుతో బైక్ ర్యాలీ తీయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. ఇక, ఏయే నియోజకవర్గాల్లో పార్టీకి సరైన అభ్యర్థులు లేరో.. ఆయా నియోజకవర్గాల్లో చేరికలపై దృష్టి పెట్టాలని నిర్ణయం తీసుకున్నారు. ఆపరేషన్ ఆకర్ష్ సక్సెస్ అయ్యే వరకు పేర్లు బయట పెట్టకూడదన్నారు.



వివరాలు 2లో..

## పార్టీలో యాక్టివ్‌గా ఉన్న వారికే టికెట్లు

ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

## 'విప్ ధికరణ'పై షిండే, థాక్రే వర్గాల ఢీ

53 మంది శివసేన ఎమ్మెల్యేలకు షోకాజ్ నోటీసులు.. థాక్రేకు ఊరట!

వివరాలు 2లో..



## వారసత్వం లేని.. కాకతీయ సామ్రాజ్యం.. కోట్లు తగలేస్తున్నారు

గత 700 ఏండ్ల క్రితమే కాకతీయ చివరి రాజు మొగులుల చేతిలో ఓటమి

అవమానంతో యమునా నదిలో దూకి ఆత్మహత్య

వారసులు లేకుండా అంతరించి పోయిందని చారిత్రక ఆధారాలు

వారుసుడి పేరుతో జరుగుతున్న రాచరిక కుట్రలను తిప్పి కొట్టండి

దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్



**హన్మకొండ, జులై 10 (యదార్థవాది) :** ఓరుగల్లు వేదికగా కాకతీయ వారుసుడి పేరుతో జరుగుతున్న రాచరిక కుట్రలను యావత్తు తెలంగాణ సమాజం మేల్కొని తిప్పికొట్టాలని దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి చుంచు రాజేందర్ పిలుపునిచ్చారు. హన్మకొండలోని కాలోజి జంక్షన్‌లో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మిగతా2లో..

## లంకకు భారత్ సాయం



2లో..

శ్రీలంకలో అన్ని పార్టీలు కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు సన్నాహాలు



2లో..

## కాంగ్రెస్‌కు మరో షాక్!

అమిత్ షాను కలిసిన సీనియర్ నేత

బీజేపీ గూటికి కుల్‌దీప్ బిష్ణోయ్!

జంపన్న,పగిడిద్దరాజుల పోరాట వారసత్వాన్ని పునికి పుచ్చుకోని అనేక ప్రజా పోరాటాల అనంతరం రాచరికం అంతరించి పోయి ప్రజాస్వామ్య వ్యవస్థ ఆవిర్భవించి, అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం రూపంలో అందరికి సమాన హక్కులు ఏర్పడిన తరుణంలో రాజకీయ కుట్రలతో ఎలాంటి ఆనవాళ్లు, ఆధారాలు లేకుండా కమల్ చంద్ర భంజ్ దేవ్ అను వ్యక్తిని కాకతీయ వారసుడుగా చిత్రీకరించి కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగ పరుస్తూ ఉత్సవాలు జరుపడం సమంజసం కాదన్నారు. అఖిల భారత మహాత్మా జ్యోతి రావు పూలే సామాజిక న్యాయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కేడల ప్రసాద్ మాట్లాడుతూ ఇది ముమ్మాటికి దళిత, బహూజన, మైనారిటీ, మహిళ వర్గాలకు సంబంధించిన హక్కులను కాలరాసి, భారత రాజ్యాంగాన్ని మార్చి, మను వాదాన్ని ప్రజలపై బలవంతంగా రుద్దే కుట్రగా అభివర్ణించారు. ఈ కుట్రలను తెలంగాణ ప్రజలందరూ తిప్పికోట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్సిటి జెఏసి చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, దళిత బహూజన ఫ్రంట్ రాష్ట్ర మహిళా కార్యదర్శి బోర్రా సంపూర్ణ, జిల్లా అధ్యక్షుడు మాదాసి సురేష్,జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల అనిత,బిఎల్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఐతం నగేష్,తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర నాయకుడు తెలంగాణ కోమురయ్య తదితరులు పాల్గోన్నారు.

## పోడు భూముల దరఖాస్తులకు..

# మోక్షం ఎప్పుడు

(మొదటి పేజీ తరువాయి..)

అర్హత ఉన్న రైతులకు పోడు పట్టాలిస్తామని ఆరు నెలల కింద 3.4 లక్షల మంది నుంచి దరఖాస్తులు తీసుకున్న సర్కార్ వాటిపై ఇప్పటి దాకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కానీ జూన్ మూడవ తేదీ నుంచి ప్రారంభం కానున్న హరితహారం కింద అటవీభూముల్లో మొక్కలు నాటాలని ఫారెస్ట్ ఆఫీసర్లకు టార్గెట్లుపెట్టింది. ఈ క్రమంలో పోడు భూముల్లో మొక్కలు నాటేందుకు అటవీ అధికారులు సిద్ధమవుతుండగా పోడు రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆదిలాబాద్, –ఆసిఫాబాద్, మహబూబాబాద్, భూపాలపల్లి, –కొత్తగూడెం, ఖమ్మం, నాగర్కర్నూల్ సహా 24 జిల్లాల్లోని 10 లక్షలకుపైగా ఎకరాల్లో పోడు భూముల సమస్య ఉంది దశాబ్దాలుగా సాగుచేసుకుంటున్న పోడు భూములను స్వాధీనం చేసుకునేందుకు అటవీశాఖ అధికారులు ప్రయత్నిస్తున్నప్పుడు దిక్కుతోచని స్థితిలో కొందరు ఆదివాసీ గిరిజనులు మనోవేదనకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఫారెస్ట్ అధికారులు పోడు భూముల్లో ట్రెంచ్ కొడుతుండంతో పోడు రైతులు అడ్డుకుంటే అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపుతున్న పరిస్థితి ఉందని ముఖ్య మంత్రి ఇచ్చిన మాట ప్రకారం పోడు భూములకు పట్టాలు ఇవ్వాలనీ వామ పక్షాలు టి.జే. ఎస్ కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది.

## కాంగ్రెస్‌కు మరో షాక్!

**న్యూఢిల్లీ, జులై 10 (యదార్థవాది) :** హరియాణా కాంగ్రెస్ సీనియర్ నేత కుల్‌దీప్ బిష్ణోయ్ హెూంమంత్రి అమిత్ షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాను ఆదివారం కలవడం చర్చనీయాంశమైంది. ఇప్పటికే కుల్‌దీప్ కమలం పార్టీలో చేరుతారనే ఊహాగానాలు ఉన్న నేపథ్యంలో నడ్డాతో భేటీ ప్రాధాన్యత సంతరించుకుంది. కాగా రాజ్యసభ ఎన్నికల్లో క్రాస్ ఓటింగ్‌కు పాల్పడినందుకు కుల్‌దీప్ బిష్ణోయ్‌ను పార్టీలోని అన్ని పదవుల నుంచి కాంగ్రెస్ పార్టీ తొలగించింది. ఆయన బీజేపీ మద్దతు తెలిపిన స్వతంత్ర అభ్యర్థి కార్తికేయ శర్మకు ఓటు వేసినందుకు ఈ నిర్ణయం తీసుకుంది. అయితే మాజీ సీఎం దీపిందర్ సింగ్ హుడా అనుచరుడిని హరియాణా కాంగ్రెస్ చీఫ్‌గా నియమించడంపై బిష్ణోయ్ అధిష్టానం పట్ల అసంతృప్తితో ఉన్నారు. ఈ నేపథ్యంలోనే రాజ్యసభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి అజయ్ మాకెన్‌కు ఓటు వేయలేదు. తన మనస్సాక్షి చెప్పిన వ్యక్తికే ఓటు వేశానని ఎన్నికల అనంతరం ప్రకటించారు. అంతేకాదు పార్టీ తన ఒక్కడిపైనే చర్యలు తీసుకోవడాన్ని తప్పుబట్టారు. 2016లో కూడా ఇలా జరిగిందని, కానీ పార్టీ అప్పుడు ఇంత వేగంగా చర్యలు తీసుకోలేదని ఆరోపించారు. కొంతమంది వ్యక్తుల విషయంలో మాత్రమే చర్యలకు ఉపక్రమిస్తున్నారని పేర్కొన్నారు. మరోవైపు బిష్ణోయ్ తమ పార్టీలో చేరాలనుకుంటే కచ్చితంగా ఆహ్వానిస్తామని సీఎం మనోహర్ లాల్ ఖట్టర్ ప్రకటించారు.

## పార్టీలో యాక్టివ్‌గా ఉన్న వారికే టికెట్లు

**హైదరాబాద్, జులై 10 (యదార్థవాది) :** ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఇంట్లో తెలంగాణ కాంగ్రెస్ నేతలు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పార్టీలో చేరికలు, రాహుల్ సభ ఎక్కడ పెట్టాలన్న అంశంపై చర్చించారు. ఈ క్రమంలో వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్ పార్టీలో నేను చురుగ్గానే ఉన్నాను. పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డితో కలిసే పనిచేస్తున్నాను. మొదటి నుంచి పార్టీలో ఉన్నవారికే టికెట్ ఇవ్వాలి. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 70–80 సీట్లుతో గెలుస్తుంది. ఎన్నికల ముందే 100 శాతం అభ్యర్థులను ఖరారు చేయాలి. అన్ని సామాజిక వర్గాలవారికి టికెట్లు ఇవ్వాలి. అలాగే, రాహుల్ గాంధీ సిరిసిల్ల సభపై చర్చించామని తెలిపారు. బిజీగా ఉండటంతో పీఏసీలకు పోలేదు. ఒక్కరితో పార్టీ అధికారంలోని రాదు. పీఏసీల సంఖ్యను 12కి తగ్గిస్తామని చెప్పారు. పార్లమెంట్ సమావేశాల తర్వాత తెలంగాణ అంతటా పర్యటిస్తాను. ఎన్నికలు ఎప్పుడైనా రావచ్చు అనే అంశంపై ఠాగూర్‌తో చర్చించాము" అని అన్నారు.

## లంకకు భారత్ సాయం

**న్యూఢిల్లీ, జులై 10 (యదార్థవాది) :** రాజకీయ, ఆర్థిక సంక్షోభంతో అత్యంత గడ్డు పరిస్థితులను ఎదుర్కొంటోంది శ్రీలంక. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ స్పందించారు. పొరుగు దేశంతో భారత్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నాయని పేర్కొన్నారు. శ్రీలంకకు సాయం అందించేందుకు భారత్ ఎప్పుడూ సిద్ధంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు కూడా తన వంతు సాయం చేసేందుకు ప్రయత్నిస్తున్నట్లు పేర్కొన్నారు. అయితే ప్రస్తుతం శరణార్థ సంక్షోభం లేదని జైశంకర్ పేర్కొన్నారు. అత్యంత క్లిష్టమైన సమస్యలను పరిష్కరించేందుకు శ్రీలంక ప్రయత్నిస్తోంది, ఏం జరుగుతుందో వేచి చూడాలని పేర్కొన్నారు. భారత్ నుంచి మాత్రం అవసరమైన సాయం అందుతుందని స్పష్టం చేశారు. సంక్షోభంతో అత్యంత దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటోంది శ్రీలంక. ఆహారం, ఇంధనం, ఆర్థిక సంక్షోభానికి కారణం అధ్యక్షుడు గొటబయ రాజపక్సే అని, ఆయనే ప్రస్తుత పరిస్థితికి బాధ్యత తీసుకోవాలంటూ లక్షల మంది నిరసనకారులు శనివారం అధ్యక్ష భవనాన్ని ముట్టడించారు. ఒకప్పుడు సుసంపన్నంగా ఉన్న తమను దారుణమైన పరిస్థితిలోకి నెట్టారని ఆరోపిస్తున్నారు. మరోవైపు ప్రధాని విక్రమసింఘే ఇంటికి కూడా ఆందోళనకారులు నిప్పుపెట్టారు. జనాగ్రహం చూసి ఆయన ఇప్పటికే రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. దీంతో శ్రీలంకలో అన్ని పార్టీలు కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

(మొదటి పేజీ తరువాయి..)

ఆ భగవంతునికి ఎరుక. ఆయనది ఆ కథ. ఆయనకు ముందు మాట్లాడిన మంత్రులు కేవలం కేసీఆర్‌ను తట్టి.. నోటిదూలను తీర్చుకొని పోయారు తప్ప.. ఏ విషయంలో ఏం చెప్పినట్లు లేదు. దాని తర్వాతనన్న ఏమైనా చెబుతున్నరా ? అని నాలుగు ఐదురోజులుగా చూస్తున్న' అన్నారు. రాష్ట్రపతి ఎన్నికలకు సంబంధించి యశ్వంత్ సిన్హా వచ్చారు. అనుకోకుండా కో ఇన్సిడెంట్‌గా బీజేపీ జాతీయ కార్యవర్గ సమావేశాలు, మా సమావేశం జరిగింది. నేను ప్రధానమంత్రిని కొన్ని ప్రశ్నలు అడిగా. స్పష్టంగా, నిర్మోహమాటంగా, నిక్కచ్చిగా వీటికి సమాధానాలు చెప్పాలని అడిగా. ఆయన అవలంభిస్తున్న అవినీతి విధానాలు, దేశంలో జరుగుతున్న లక్షల కోట్ల కుంభకోణాలు, బీజేపీ అసమర్థ ప్రభుత్వం వల్ల ప్రబలుతున్న ఆర్థికపరమైన ఇబ్బందులు ప్రజలకు సంబంధించినటువంటి. వీటిపై అడిగినా ఏ ఒక్కదానికి సమాధానం చెప్పలేదు. ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు.. మంత్రులు గానీ చెప్పలేదు. ఏం కారణం అనుకోవచ్చు మనం. అంటే ఏం లేదు. సరుకు లేదు.. సంగతి లేదు.. సబ్జెక్ట్ లేదు.. ఆబ్జెక్ట్ లేదు.. షుష్క ప్రియాలు.. శూన్య హస్తాలు.. అంతా డబ్బా.. బబ్రాజమానం.. భజగోవిందం. ఇంతకు మించి ఏమీ లేదు. చాలా మంది ఆశిస్తరు. ప్రజలందరినీ ఆశోపాతులను చేశారు. సరే తెలంగాణకు వారు చేసిందేమీ లేదు. వాళ్ల అయ్యేది ఏమీ లేదు. తెలంగాణ వచ్చిన నుంచి చేసింది ఏమీ లేదు. దేశానికి ఏం చేయాలే.. తెలంగాణకు ఆయింత ఏమీ చేయలేదు. కాబట్టి తెలంగాణకు గురించి చెప్పింది లేమీ లేదు. అంతా ఒకరకమైన బీటింగ్ అరౌండ్ బుష్ దాకా జరిగింది తప్పా. దేశ ప్రజల పక్షాన మేం లేవనెత్తిన ప్రశ్నలకు గానీ, సమాధానం చెప్పలేము.. మేం అశక్తులం అని వారొ డొల్ల తనాన్ని రుజువు చేసుకొని పోయారు. దేశ ప్రగతికి సంబంధించినటువంటి గంభీరమైనటువంటి ఒక అవగాహన వ్యూహం, ఓ దార్శనితక ఏం లేదని బీజేపీ రుజువు చేసుకున్నది. అంతకు మించి ఏమీ లేదు. వాస్తవంగా సులభంగా ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలంటే.. నేను అడిగినా యశ్వంత్ సిన్హా సభలో.. ఏ దేశంలో పతనం కానీ రూపాయి.. భారత రూపాయి పతనమవుతుంది? కారణం ఏంటీ? నేను అడుగుతున్నా ఈ దేశంలో ఓ ముఖ్యమంత్రిగా' అన్నారు. గత చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూపాయి పడిపోయింది. మోదీ హయాంలో ఇంత భారీగా పడిపోవడానికి గల కారణాలపై ప్రశ్నించామన్నారు. భారతదేశం రూపాయి విలువ ఇంత దరిద్రంగా రూపాయి విలువ పడిపోయిందా? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'ఇది అవివేకమా? అసమర్థతనా? దీనికి దేశ ప్రజలకు ఏం సమాధానం చెబుతారు?.. డబ్బాలో రాళ్లు పోసినట్లు అరచిపోతమంటే కుదరదు కదా?' అంటూ మండిపడ్డారు.

బీజేపీ ఎవరిని ఉద్ధరించిందంటూ తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రగతి భవన్‌లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 'ఒక రైతుబీమా ఇచ్చే తెలివి ఉన్నదా మీ గవర్నమెంట్‌కు. కనీసం ఇవ్వాలన్న ఆలోచన వస్తదా? బీజేపీ ప్రభుత్వంలో ఎక్కడన్న. రైతు చనిపోతే పది రూపాయలు ఇస్తరా? రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే తిన్నది అరగక చస్తున్నరు అంటరు మీ ముఖ్యమంత్రులు. రైతులు ధర్నా చేస్తే జీబులు ఎక్కించి తొక్కి చంపుతున్నరు.. అహంకారమా? రైతులు 13 నెలల పాటు ఢిల్లీ రాజధాని బార్డర్‌లో ధర్నా చేస్తే ఖలిస్థాన్ ఉగ్రవాదులు అంటరు మీరు. మీది పరిపాలనా? మీది ప్రభుత్వమా? ఎన్నికలు రాగానే మళ్లీ తలవంచి మాఫీ చాతాహు అని క్షమాపణ వేడుకుంటరు. ఉగ్రవాదులైతే ఎందుకు క్షమించమని అడిగారు? ప్రజలకు సమాధానం చెప్పాలి' అంటూ మండిపడ్డారు.

### మీరంటే ఎవరికి భయం..?

'ఎవరు భయపడుతరు మీకు? మీతోటి ఏమైతది? మన్ను కూడా కాదు.. దొంగలకు భయం. తప్పులు చేసినోళ్లకు భయం. ఎవరిని భయపట్టిస్తరు? అధికారి ఎవరికి కావాలి? కేసీఆర్‌కా ఇసిరి పారేస్తాం. అంతులేని అహంకారం.. న్యాయ వ్యవస్థను సహించరు. ప్రజాస్వామికంగా గెలిచే వారిని సహించరు. ఎవరిని సహిస్తరు మీరు. ఏం చేద్దామనుకుంటున్నరు ఈ దేశాన్ని. అన్నింటా వైఫల్యమే కాదా? ఉద్యోగ కల్పన లేదు. నిరుద్యోగం పెరుగుతుంది. ధరలు పెరుగుతున్నయ్. గ్యాస్ 170శాతం పెరుగుతుంది. ఏ ప్రధాని సమయంలో లేని విధంగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగతయ్. ఉప్పులు పెరుగుతయ్.. పప్పులు పెరుగుతయ్. విదేశీ మారక నిల్వలు తరిగిపోతయ్. ఏది సక్కగనున్నది. జీడీపీ క్రాష్ అవుతది. ఏం ఉద్ధరించారు ఈ దేశాన్ని. ఈ దేశానికి చేశామని ఏదో ఒకటి చెప్పండి' అంటూ నిలదీశారు.

### పీయూష్ గోయల్ కాదు.. గోల్‌మాల్..

'కేంద్రంలో ఓ మంత్రి ఉన్నడు పీయూష్ గోల్‌మాల్. గోయల్ కాదు.. గోల్‌మాల్.. ఆయనో నెత్తిలేని సన్యాసి. ఎంత దరిద్రంగా మాట్లాడుతడంటే.. తెలంగాణ చమత్కారం చేసిందా? ఎలా సాధ్యమైంది అంటడు? పంట దాచిపెడుతారా? ఎన్ని ఎకరాల్లో ఉన్నదో తెలియదా? నేను చెప్పిన హెలికాప్టర్‌లో తిప్పి అధికారులు చూపిస్తరు. రైతులను అవమానించి మాట్లాడుతున్నరు. యాసంగి పంటలో మా దగ్గర టెంపరేచర్ ఎక్కువైతది జర నూకలు ఎక్కువైతయ్ అంటే.. మీరు నూకలు తినుంర్రి అంటడు. మీరు నూకలు తినాల్న తెలంగాణలో.. ఇంత అహంకారమా? ఇది ప్రజాస్వామ్యమేనా? ఇది కేంద్రమంత్రి మాట్లాడే పద్ధతేనా? ప్రజలను అవమానిస్తారా? అంటూ మండిపడ్డారు. 'మీరేమైనా పర్మినెంటా? ఎంత మంది రాలేదు.. ఎంత మంది పోలేదు. రావణాసురుడు పోయిండు.. దుర్యోధనుడు పోయిండు.. కంసుడు పోయిండు. నరకాసురుడు పోయిండు. అంతకన్న గొప్పోల్లా' అంటూ ధ్వజమెత్తారు.

### కేంద్ర ప్రభుత్వానికి తెలివి లేదని బీజేపీ కిసాన్ మోర్చానే చెప్పింది..!

...సమన్వయమే లేదు. ఎప్పుడు ఎక్స్‌పోర్ట్స్ బ్యాన్ చేయాలో తెలియడం లేదు. ఎప్పుడు ఇంపోర్ట్ బంద్ చేయాలో తెలుస్త లేదు. తద్వారా రైతులను ముంచుతున్నరు. దేశాన్ని నాశనం చేస్తున్నరు అని చెప్పారు. ఇంకా తమాషా అంటే ఏమిటంటే.. హిందూ ఎన్. రామ్, ఎన్‌డీటీవీ ప్రణయ్‌రాయ్ ఎక్కడో ఊటిలో సమావేశం పెడితే వారిని నక్సలైట్లు అంటూ ఫొటోలు పెట్టారు.. ఇదెక్కడి అన్యాయం. మీరు ఎవరినీ వదలరా? జర్నలిస్టులు సైతం మీకు నక్సలైట్లు లాగా కనిపిస్తున్నారా? ఎక్కడి అన్యాయం ఇది. మీకు కండ్లు ఎంత నెత్తికి వస్తున్నయ్ మీకు. బాహాటంగా చెప్పుకుంటడగా ఎవరైనా.. ఏక్‌నాథ్ షిండేలను సృష్టిస్తామని.. మీ రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఏక్‌నాథ్ షిండేలు వస్తారని మాట్లాడుతారా? ఇది ప్రజాస్వామ్యానికి అలంకారమా? భారతదేశ ప్రజాస్వామ్యాన్ని ఇంత ఘోరంగా హత్య చేస్తారా? మీరు ప్రజాస్వామ్య హంతకులుకారా? ఇదేం అన్యాయం. మీ ఉన్మాదం, పిచ్చి ఎక్కడి వరకు వెళ్తది. దేనికైనా ఒక లిమిట్ ఉంటది కదా? ఇంత అన్‌లిమిటెడ్‌గా.. ఇంత దుర్మార్గంగా సుప్రీం కోర్టు అంటే లక్ష్యం లేదు. జర్నలిస్టులంటే లక్ష్యం లేదు.. హైకోర్టు అంటే లక్ష్యం లేదు.. మెజారిటీతో గెలిచే గవర్నమెంట్ అంటే గౌరవం లేదు. మీకు ఎవరంటే గౌరవం ఉంది. మీరు ఏమైనా గొప్ప పని చేశారా? అంటే అది లేదు' అంటూ సీఎం కేసీఆర్ బీజేపీ తీరును దుయ్యబట్టారు.

### ఇప్పుడు వరిని ప్రోత్సహించమంటున్నడు..

'ఇటు నీళ్లు ఇవ్వ చేత కాదు.. కరెంటివ్వ చేత కాదు.. పండించిన పంట కొనుమంటే చేత కాదు. మూడు నెలల కిందటనే కదా మేము పోయి ఢిల్లీలో ధర్నా చేశాం. ఎందుకు ధర్నా చేశాం? మా రైతులు వడ్లు పండించారు.. ఇది కొనుమంటే తప్పా? యాడ పెట్టుకోవాలే.. అంటడు ఈ పీయూష్ గోల్‌మాల్. ఇప్పుడేమంటడు వరిని ప్రోత్సహించండి, ధాన్యం తక్కువైంది అంటండు. మీకేమైనా తెలివుందా? మీకు గవర్నమెంట్‌కు పాలసీ ఉందా? ఓ మాటమీద ఉండే నిలకడ ఉందా? మీకో విజన్ ఉన్నదా? జాతీయ–అంతర్జాతీయ మార్కెట్‌పై అవగాహన ఉందా? ఏం జరుగుతున్నదో అంచనాలున్నాయా? ఏం లేదు అంతా

వట్టిదే డొల్ల. ఇవన్నీ కఠోరమైన సత్యాలు. చానా నీతి ఆయోగ్ మీటింగ్‌లలో స్పష్టం చెప్పాను. ఎవరైనా అద్భుతమైన ఫర్ఫామెన్స్ ఇచ్చే రాష్ట్రాలు ఉన్నయో.. వాటి ప్రగతిని ఆపకండి.. అది దేశ ప్రగతిని ఆపడమైతది' అని చెప్పాను' అంటూ సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

### భారీ వర్షాలు.. ప్రజలను హెచ్చరించిన సీఎం కేసీఆర్

భారీ వర్షాలపై ప్రభుత్వం అప్రమత్తంగా ఉందని, ప్రజలందరూ స్వీయనియంత్రణ పాటించాలని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ఈ విషయంపై ఇప్పటికే ఉన్నతాధికారులతో సమీక్షించినట్లు చెప్పారు. ఆదివారం సాయంత్రం ఆయన ప్రగతి భవన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ మాట్లాడుతూ, దక్షిణ ఒడిశా, ఛత్తీస్‌గఢ్ మీదుగా సైక్లోన్ ఎఫెక్ట్ ఉందని, నాలుగైదు రోజులు తెలంగాణవ్యాప్తంగా అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు. గోదావరిలో సమ్మక్క బ్యారేజీ దగ్గర 9 లక్షల పదివేల క్యూసెక్కుల ఫ్లో వస్తున్నదని చెప్పారు. ఎస్సారెస్పీకి 4 వేల క్యూసెక్కుల వరదనీరు వస్తోందని, రేపటివరకూ నిండిపోయినా ఆశ్చర్యపోనక్కర్లేదన్నారు. భారీ వర్షాలతో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే స్పందించేలా ఎన్డీఆర్ఎఫ్ బృందాలను సిద్ధం చేసినట్లు చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగమంతా సిద్ధంగా ఉందని తెలిపారు. ఎయిర్‌ఫోర్స్ వాళ్లతోకూడా మాట్లాడామని, అవసరమైతే రెండు మూడు హెలికాప్టర్లను అందుబాటులో ఉంచాలని కోరినట్లు సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. ప్రజలు బయటకు రాకుండా రాబోయే మూడు రోజులు అన్నిరకాల విద్యాసంస్థలను మూసివేస్తున్నామని తెలిపారు. కొందరు వాగులు, కల్వర్టులపై దుస్సాహసం చేస్తారని, అట్లాంటివి లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు జారీచేశామన్నారు. అలాంటి చోట్ల జాగ్రత్తగా ఉండాలని ఆర్టీసీ యాజమాన్యాన్ని కూడా హెచ్చరించినట్లు చెప్పారు. ఊళ్లలో కూలిపోయే దశలో ఉన్న పాత ఇండ్లను ఇప్పటికే కూలగొట్టామని, ఇంకా కొన్ని కోర్టు కేసుల్లో ఉన్నట్లు తెలిపారు. వాళ్లను కూడా అప్రమత్తం చేశామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు. నిజామాబాద్, నిర్మల్‌లో భారీ వర్షం కురిసినట్లు తమ దృష్టికి వచ్చిందని, ఏడు చెరువులు తెగిపోయాయని తెలిపారు. వాటిని పునరుద్ధరిస్తామని తెలిపారు. కొత్తగూడెం, నిజామాబాద్‌కు ఎన్డీఆర్ఎఫ్ బృందాలను పంపినట్లు వెల్లడించారు. దయచేసి ప్రజలు సాహసాలు చేయొద్దని, చిన్నపిల్లలు, యువకులను బయటకు పోనీయొద్దన్నారు. ప్రజాప్రతినిధులు యాక్టివ్‌గా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యేలు, మంత్రులు హెడ్‌క్వార్టర్స్‌లోనే ఉండాలని ఆదేశించారు. ఇరిగేషన్ అధికారులను అప్రమత్తం చేసినట్లు సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

## వాల్మీకులను ఎస్టీలుగా గుర్తించాలి

- 2,030 కిలోమీటర్ల పూర్తి చేసుకున్న బైక్ యాత్ర
- రాయలపేట లో ఘన స్వాగతం పలికిన నాయకులు
- ఎపి.వి.బి.ఎస్ ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు



**పలమనేరు, జులై 10 (యదార్థవాది) :** వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చోటు కల్పించడంలో ప్రభుత్వాలు వైఫల్యం చెందాయని ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ప్రధాన కార్యదర్శి క్రాంతి నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. మేలుకొలుపు పేరుతో చేపట్టిన పాదయాత్ర పలమనేరు నుండి రాయలపేట మీదుగా చౌడేపల్లి చేరి రెండు వేల కిలోమీటర్ల పూర్తి చేసుకున్న సందర్భంగా క్రాంతి నాయుడు మాట్లాడుతూ వాల్మీకుల ఐక్యత, ఎస్టీ సాధనే లక్ష్యంగా మేలుకొలుపు పేరుతో బైక్ యాత్ర చేపట్టడం జరిగిందని వివరించారు. ఈ యాత్ర కర్నూలు జిల్లా మంత్రాలయంలో ప్రారంభమైందని అన్ని జిల్లాలలో సాగుతూ అమరావతిలో ముగుస్తుందని తెలిపారు. మంత్రాలయంలో ప్రారంభమైన యాత్ర మదనపల్లె వరకు రెండు వేల ముప్పై కిలోమీటర్ల పూర్తి చేసుకుందని వివరించారు. అడుగున వాల్మీకులు ఇస్తున్న మద్దతుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వాల్మీకులు దశ్శాబ్దాలుగా ధగా పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యావత్ భారతదేశంలో వాల్మీకులను ఎస్టీ, ఎస్సీ లుగా గుర్తింపు ఇచ్చి ప్రభుత్వ సౌకర్యాలు కల్పించడం జరుగుతోందని వివరించారు. మన రాష్ట్రంలో ఏజన్సీ ప్రాంతాలలో ఎస్టీలుగా మైదాన ప్రాంతాలలో బీసిలుగా చేయడంపై పోరాటం చేస్తున్న పాలకులు స్పందించడం లేదన్నారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చడంపై స్పష్టమైన హామి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సీనియర్ వాల్మీకి సంఘ నాయకులు యల్,భాస్కర్ మాట్లాడుతూ దశాబ్దాలుగా వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేరాలని చేస్తున్న డిమాండ్‌కు ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, పార్లమెంటులో ఆమోదించి, రాష్ట్రపతి ఆమోదం పొందడానికి కేంద్ర ప్రభుత్వంపై వత్తిడి తీసుకురావాలని కోరారు.



### కార్మికుని కుటుంబానికి బీమా చెక్కు : జక్క

**మేడిపల్లి, జులై 10 (యదార్థవాది) :** ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివాసం ఉండే కార్మికుడు మోత్కూరు నరసింహ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలిసిందే వారి కుటుంబానికి భరోసా అందిస్తు కార్మిక సంక్షేమంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక కార్మిక ప్రమాద భీమా పథకం కింద మంజూరైన ఐదు లక్షల చెక్కును మేయర్ జక్క వెంకట్ రెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ కుమార్ గౌడ్, టి.ఆర్.ఎస్. కె.వి. అధ్యక్షుడు మర్రి రాజశేఖర్ రెడ్డి కలిసి లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం కోసం కట్టుబడి ఉందని, ఎవరైనా కార్మికులు ప్రమాదానికి గురైనా లేదా మరణం చెందినా భీమా పథకం ద్వారా వారి కుటుంబాలకు భరోసా కల్పించడానికి ఐదు లక్షలు పరిహారం లభిస్తుందని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటూ ఈ భీమా లబ్ధిదారునికి చేరేలా కృషి చేసిన తెలంగాణ ట్యాక్సీ డ్రైవర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నగేష్, బృందానికి అభినందనలు తెలియచేశారు. కార్మికులందరు ఈ భీమా గుర్తింపు కార్డును తీసుకోవాలని కోరుతున్నాను. ఈ దిశగా తెరాస కార్మిక సంఘాలకు కృషి చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పాశం శశిరేఖ బుచ్చియాదవ్, దొంతిరి హరిశంకర్ రెడ్డి, ఏంపల్ల అనంత రెడ్డి, పి.ఎం.సి. పార్టీ అధ్యక్షుడు దర్గా దయాకర్ రెడ్డి, నాయకులు పాశం బుచ్చి యాదవ్, కొ ఆప్షన్ సభ్యులు, టీఆరెఎస్ పార్టీ నాయకులు, టి.ఆర్.ఎస్. కె.వి.టాక్సీ యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

### 'విప్ ధికరణ'పై షిండే, థాక్రే వర్గాల ఢీ..

**ముంబై:** మహారాష్ట్రలో శివసేనపై తిరుగుబాటు చేసిన ఏక్‌నాథ్ షిండే.. బీజేపీతో చేతులు కలిపి ముఖ్యమంత్రి పీఠాన్ని అధిరోహించారు. అయినా.. రాష్ట్రంలో నెలకొన్న రాజకీయ వేడి ఇంకా తగ్గటం లేదు. రోజుకో మలుపు తిరుగుతూనే ఉంది. తాజాగా.. విప్ ధిక్కరణపై 55 మంది శివసేన ఎమ్మెల్యేల్లో 53 మందికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు శాసనసభ సెక్రెటరీ. అందులో షిండే వర్గం ఎమ్మెల్యేలు 39 మంది ఉండగా.. ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన 14 మంది శాసనసభ్యులు ఉన్నారు. ఉద్ధవ్ వర్గంలోని ఎమ్మెల్యే సంతోష్ బంగర్.. జులై 4న బలపరీక్ష రోజే షిండేతో చేతులు కలిపారు. తమకు షోకాజ్ నోటీసులు అందినట్లు ఇరువర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు ధ్రువీకరించారు. మహారాష్ట్ర శాసనసభ సభ్యుల (ఫిరాయింపుల ఆధారంగా అనర్హత) నిబంధనల ప్రకారం నోటీసులు జారీ చేశారు సెక్రెటరీ. ఏడురోజుల్లోగా వివరణ ఇవ్వాలని స్పష్టం చేశారు. స్పీకర్ ఎన్నిక, విశ్వాస పరీక్ష సందర్భంగా పార్టీ విప్‌ను ధిక్కరించారని ఇరువర్గాలు ఒకరిపై ఒకరు ఆరోపించుకున్నాయి. విప్ ధిక్కరించిన వారిని అనర్హులుగా వేటు వేయాలని డిమాండ్ చేశాయి. అయితే.. అనర్హత వేటు వేయాలన్న ఎమ్మెల్యేల జాబితాలో ఉద్ధవ్ థాక్రే కుమారుడు ఆదిత్య థాక్రే పేరును షిండే వర్గం మినహాయింటం గమనార్హం. 288 స్థానాలు కలిగిన అసెంబ్లీలో శివసేనకు 55 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. అయితే.. అందులోంచి షిండే వర్గం తిరుగుబాటు చేసి బీజేపీతో చేతులు కలిపింది. ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగా.. బలపరీక్షలో 164 మంది మద్దతు తెలిపారు. కొత్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా 99 ఓట్లు మాత్రమే వచ్చాయి. జులై నాలుగున జరిగిన విశ్వాస పరీక్ష అనంతరం.. ఉద్ధవ్ థాక్రే వర్గానికి చెందిన 14 మంది ఎమ్మెల్యేలకు విప్ ధిక్కరించారంటూ నోటీసులు ఇచ్చింది షిండే వర్గం.

## జవహర్ నగర్‌లో కానరాని అభివృద్ధి

- సిగ్గు శరం విడిచిన మంత్రి మల్లారెడ్డి : సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**జవహర్ నగర్, జులై 10 (యదార్థవాది) :** జవహర్ నగర్ నా గుండెకాయ అని చెప్పుకునే మంత్రి మల్లారెడ్డికి సిగ్గు శరం లేదని సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి ఎద్దేవా చేశారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ఆదివారం ప్రధాన రహదారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. గత సంవత్సర కాలంగా ప్రధాన రహదారి పనులు నత్తనడకన సాగుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. జవహర్ నగర్ కు ఎంతో చేశామని గొప్పలు చెప్పుకునే తెరాస నాయకులు, ప్రస్తుతం జవహర్ నగర్‌లో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను చూసి తలదించుకుంటున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, సీనియర్ నాయకులు బండకింది ప్రసాద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.



జిల్లా పరిపాలన యంత్రాంగం అంతా భారీ వర్షాల నేపథ్యంలో వరద సహాయక నివారణ చర్యలలో పాల్గొంటున్నందున,ఈ వేడుకలను వాయిదా వేసినట్టు ఆయన తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు వర్షాల వాళ్ళ ఎటువంటి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండా ఉండాలనీ స్పష్టం చేసినందున ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. కళాకారులు, కవులు,ప్రజలు ఇట్టి విషయం ను గమనించి సహకరించగలరనీ కలెక్టర్ విజ్ఞప్తి చేసారు.

అధికారులు తప్పనిసరిగా ఉండాలని ఆదేశించారు. పంచాయతీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బి, తహసీల్దార్లు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, అన్నారు. చెరువులు, కాలువలు ఉధృతంగా ప్రవహించే ప్రాంతలలో బ్యారికేడ్లు ఏర్పాటు చేసి సిబ్బందిని ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాలలో దండోరా వేయించి ప్రజలను అప్రమత్తం చేయాలని కలెక్టర్ సూచించారు. అవసరం ఉంటేనే ఇళ్లలో నుండి బయట రావాలనే విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని తహసీల్దార్లకు ఆయన సూచించారు.





## త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ

- సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి కూనంనేని

**కొత్తగూడెం, జులై 10 (యదార్థవాది) :** త్యాగానికి, సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ అని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆదివారం పట్టణంలోని పలు మజీద్లలు, ఈద్గాలను సందర్శించి ముస్లీం సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ ప్రజాస్వామ్య భారత దేశంలో అన్ని పండుగలకు కులమతాలకతీతంగా జరుపుకోవడం హర్షణీయమన్నారు. రాగద్వేశాలు వీడనాడి ప్రతి ఒక్కరు సామరస్య భావాలతో కలిసి మెలిసి జీవించాలని తద్వారా సమాజంలో శాంతిని నెలకొల్పాలన్నారు. పేద, ధనిక తారాత్యమ లేకుండా పండుగ ఉత్సవాలను అందరూ జరుపుకోవాలని, పండుగలు జరుపుకునే స్థితిలో లేని పేదలకు తమవంతు కర్తవ్యంగా తోడ్పాటును అందించి పండుగ వేడుకల్లో భాగస్వామ్యం చేయడం అభినందనీయమన్నారు. గత రెండు పండుగలు కరోనా మహమ్మారి కారణంగా నిరాడంబరంగా పండుగలు జరుపుకున్నామని, కరోనా దూరం కావడంతో పెద్ద ఎత్తున పండుగ ఉత్సవాలు జరుపుకునే అవకాశం ఈ ఏడాది అభించడం ఆనందంగా ఉందన్నారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె.సాబీర్ పాషా, ముస్లీం మైనార్టీ సంఘాల నాయకులు, పెద్దలు నయిం ఖురేషి, ఎ.కె.పాషా, తాజుద్దీన్, అజీజ్, సిరాజ్, ముత్తుజా, బషీర్ అహ్మద్, నసీర్, బాసిత్ అహ్మద్, అస్మత్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

- కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి



**కాప్రా, జులై 10 (యదార్థవాది) :** కాప్రా సర్కిల్ జిహెచ్ఎంసి ఔట్ సోర్సింగ్ పారిశుద్ధ్య విభాగంలో పనిచేస్తున్న వంపుగూడ కాలనీకి చెందిన మల్లేష్ ఆదివారం గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం బి బ్లాక్ అధ్యక్షులు సోమశేఖర్ రెడ్డి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎస్ సి విభాగం చైర్మన్ పత్తి కుమార్‌తో కలసి వంపుగూడలోని మల్లేష్ ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను ఓదార్చి కాంగ్రెస్ పార్టీ తరపున రూ. 20 వేల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మృతుడి పిల్లలకు చదువు విషయంలో అన్ని విధాలుగా సహాయం చేస్తానని సోమశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం టిఫిన్ సెంటర్ బాధితునికి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.ఐదువేల సహాయం అందించారు. టిఫిన్ సెంటర్‌లో పనిచేస్తూ యజమాని దాడిలో గాయపడిన జమ్మిగడ్డకు చెందిన పవన్ ను హాస్పిటల్ లో చూపించమని అతని తల్లికి కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షుడు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి ఐదు వేల ఆర్థిక సహాయం చేశారు.



**బక్రీద్ పండుగ పురస్కరించుకుని ప్రార్ధనలకు (నమాజు) స్థానిక ఈద్గా మైదానంకు వెళ్లిన ముస్లిం సోదరులతో అనంతపురం ఇన్చార్జి డీఎస్పీ ఆర్ల శ్రీనివాసులు స్నేహ పూర్వకంగా వ్యవహరించారు. పర్వదినం శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు ముస్లిం సోదరులలో పిల్లలు, పెద్దలు తేడా లేకుండా కరచాలనం చేశారు. తన సిబ్బందితో ఈద్గా మైదానం వద్దకు వెళ్లి ప్రార్థనలు ముగించుకుని బయటకు వస్తున్న ముస్లిం సోదరులకు చాక్లెట్లు పంపిణీ చేస్తూ విషెష్ చెప్పారు.**

**అనంతపురం** (యదార్థవాది)

## గిరిజన బిడ్డలపై దాడులను ఖండన ఖండించాలి

- గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి
- గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు రవి నాయక్



**కురవి, జులై 10 (యదార్థవాది) :** గిరిజనులపై అటవీ అధికారులు దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షుడు మాలోతు రవి నాయక్ అన్నారు. మంచిర్యాల జిల్లా దండేపల్లి మండలం కోయపోషగూడలో పోడు భూముల్లో గత కొన్ని సంవత్సరాలుగా నివాసం ఉంటున్న గుడిసెలను పోలీసులు అధికారులు నాశనం చేయడాన్ని గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు రవి నాయక్ తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఘర్షణకు ముఖ్యకారణం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికీ అర్హులకు పట్టాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం వల్లనే ఈ పరిణామం చోటు చేసుకుంది,పోడు భూములను విచ్చలవిడిగా టిఆర్ఎస్ ఎమ్మెల్యేలు మంత్రులు ఇతర నాయకులు కబ్జాలు చేస్తున్న పట్టించుకోని అధికారులు నివాసం ఉంటున్న ఆదివాసులను వర్షాలు కురుస్తున్నా, ఇండ్లని నాశనం చేస్తూ ప్రజల పైన పాశవాసవికంగా ప్రవర్తిస్తున్న,భౌతికంగా దాడులు చేసే తీరు దుర్మార్గం. సంవత్సరం కింద రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ రావు గారు నిండు అసెంబ్లీలో కుర్చీ వేసుకొని పోడు భూములకు పట్టాలు ఇపిస్తా అని చెప్పి, కమిటీలు వేసి ఆ కమిటీలు జిల్లాలలో సమావేశాలు నిర్వహించి ఆదివాసుల నుండి వారి ధరఖాస్తులను తీసుకోవడం జరిగింది.కానీ ఇప్పటివరకు అధికారులు రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుండా మళ్ళీ విత్తనాలు వేసే ఈ సమయంలో కావాలని ఇబ్బంది గురిచేసి భయబ్రాంతులను గురిచేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం, ఇదేవిధంగా కొనసాగితే గిరిజనుల వైపు నుండి తిరుగుబాటు తప్పదని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు, కాబట్టి ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర గిరిజన శాఖ మంత్రి, మిగతా అధికారులు మేలుకొని వెంటనే ఈ సమస్యలకు పరిష్కారం చూపాలని రాష్ట్రంలో గిరిజన బిడ్డల భూములకు పట్టాలు ఇవ్వాలని గిరిజన శక్తి రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలోతు రవి నాయక్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో గిరిజన శక్తి మరో ఉద్యమానికి నాంది పలుకుతుందన్నారు.

## పేదరికమే గీటు రాయిగా లబ్దిదారుల ఎంపిక

- సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య



**సత్తుపల్లి, జులై 10 (యదార్థవాది) :** తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి దళితబంధు పథకాన్ని నేడు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య తన నియోజకవర్గంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.దళిత బంధు పథకం భారతదేశంలోనే బ్యాంక్ గ్యారెంటీ లేకుండా, ఎవరి షూరిటీ లేకుండా నేరుగా 10లక్షల రూపాయలు ఏకౌంట్‌లో వేసే గొప్ప కార్యక్రమమన్నారు.తొలి ఏకాదశి, బక్రీద్ సందర్భంగా ఈ దళిత బంధు యూనిట్లను ప్రారంభించటం సంతోషంగా ఉందని ఆయన వెల్లడించారు. అంతేకాకుండా మిగిలిన దళితులకు కూడా పూర్తిగా దళిత బంధు పథకం అందుతుందని స్పష్టం చేశారు సండ్ర.మరొక 1500 యూనిట్లు మన నియోజకవర్గానికి మాంజూరు అయ్యాయని, దళిత బంధు స్ఫూర్తిని దెబ్బతీయకుండా ప్రభుత్వ అధికారులకు అప్పగించి పేదరికమే గీటు రాయిగా లబ్దిదారులని ఎంపిక చేయటం జరిగిందని, వెల్లడించారు. రేపు దళిత బంధు అందరికీ అందుతుందని ఆశిస్తున్నామన్నారు. సొంత స్థలాలలో ఇల్లు కట్టుకోవాలి అని అందరు కోరుకుంటున్నారు. దానికి విధి విధానాల రూపాకల్పన జరుగుతుంది. అలాగే 57సంవత్సరాలకే ఫింక్షన్‌కు సంబందించి రూపాకల్పన జరుగుతుంది.ఇవి రెండు పూర్తి అయితే కేసీఆర్ ఇచ్చిన వాగ్దానాలు పూర్తి స్థాయిలో పూర్తి అవుతాయి. ఆగస్టు 15 నుండి కొత్త లబ్ది దారులకు కొత్త పింఛన్ ఇచ్చే కార్యక్రమం మొదలవుతుంది. విద్య వైద్యంపై పూర్తి స్థాయిలో దృష్టి పెట్టి దవఖానాలు అభివృద్ధి, మైనారిటీ పాఠశాలలు, సోషల్, ట్రైబల్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పాఠశాలలు నిర్మించటం, గ్రామస్థాయిలో మన ఊరు మన బడి ద్వారా పాఠశాలల అభివృద్ధి చేపట్టిన ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమని కొనియాడారు.

## సమస్యల పరిష్కారానికి ఉచిత న్యాయ సహాయం

- హైకోర్టు న్యాయవాది దాసరి గ్లోరీ అనందకు అంబేద్కర్ అవార్డు



**హైదరాబాద్, జులై 10 (యదార్థవాది) :** బారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేదావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బారిష్టర్ న్యాయవాద పట్టా స్వీకరించి నిన్నటికి వంద సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రొటెక్ట్ ఇండియా ఫౌండేషన్ కోర్ ఆర్డినేటర్ కె ఎల్ ఆర్ మహర్షి ఆధ్వర్యంలో నగరంలోని టూరిజం ప్లాజా బేగంపేట్ లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యతిదిగా తెలంగాణ రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్, రిటైర్డ్ జడ్జి నారాయణ చేతుల మీదుగా దాసరి గ్లోరీ ఆనంద అవార్డును అందుకున్నారు. గ్లోరి ఆనంద గత 20 ఏళ్ళుగా న్యాయవాద వృత్తిలో ఉంటూ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ లలో అనేక మందికి దళిత బహుజన మైనార్టీ క్రైస్తవులకు న్యాయ సహాయం చేస్తూ, పేదలకు ముఖ్యంగా మహిళ బాదితులకు ఉచిత న్యాయ సలహాతో పాటుగ పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకుగాను నిర్వాహకులు తనను ఎంపిక చేసి ఎక్స్ లెన్సీ డా.బిఆర్ అంబేద్కర్ ఎక్సలెన్సీ అవార్డు ఇవ్వడం జరిగింది. ఈ అవార్డుతో అంబేద్కర్ ఆశయస్ఫూర్తితో మరింత ఎక్కువమంది ప్రజలకు న్యాయసేవలు చేసే బాద్యత పెరిగిందని మీడియాతో మాట్లాడుతూ తెలిపారు. రాజ్యాంగ పరమైన అన్ని హక్కుల సమస్యలకు మహిళ, బాలల, ఉద్యోగుల, విద్యార్ధుల, దళిత, మైనారిటీ, క్రైస్తవ మత స్వేచ్ఛ, వృద్ధుల, సంరక్షణ, అనాధల పోషణ, వికలాంగుల పౌరహక్కుల, వివాహం, భూతగాదా, మానవ హక్కుల సమస్యల పరిష్కారానికి ఉచిత న్యాయ సహాయం పొందేందుకు తనను 8185974157 సంప్రదించవచ్చని న్యాయవాది డా దాసరి గ్లోరీ ఆనంద తెలిపారు.

## జెండాలు మోసేది మేమయితే.. అధికారం మాకే దక్కాలి

- అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీలు బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించాలి



**మేడిపల్లి, జులై 10 (యదార్థవాది) :** అంబేద్కర్ ఆశయ సాధన సంఘం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని పూలమాల అలంకరణ చేసి ఆయన చేసిన త్యాగాలను స్మరించుకునే కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ ఆదివారం 177వ వారంగా జ్ఞాన మాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేడ్చల్ బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా నత్తి మైసయ్య, మాట్లాడుతూ జెండాలు మోసేది మేము, అధికారంలో కూర్చునేది మీరా అని అగ్రవర్ణ నాయకులను ప్రశ్నించారు. అంబేద్కర్ చెప్పినట్టు అన్ని సమస్యలకు పరిష్కారం రాజ్యాధికారమేనని కాబట్టి ప్రతి ఒక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సోదరులందరూ కూడా రాజ్యాధికారం కోసం కృషి చేయాలని ఆ వర్గాల నుండి సమర్థవంతమైన నాయకుని ఎన్నుకొని చట్ట సభల్లోకి పంపాలని పిలుపునిచ్చాడు. మనలో ఇంకా రాజకీయ చైతన్యం పెంపొందలేదని ప్రతి ఒక్కరూ రాజకీయపరంగా చైతన్యవంతం కావాల్సిన అవసరం ఉందని తెలియజేశాడు. భారత కరెన్సీ పైన అంబేద్కర్ చిత్రపటాన్ని ముద్రించాలని మరోసారి డిమాండ్ చేశారు. మేడ్చల్ జిల్లా బి బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొత్త కిషోర్ గౌడ్, మాట్లాడుతూ రాజకీయంగా మనం అందరం నిలదొక్కోవడానికి కారణం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కుల ద్వారానే సాధ్యమైందని తెలియజేశాడు. ప్రతి రాజకీయ పార్టీ రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బీసీ అభ్యర్థిని ముఖ్యమంత్రిగా ప్రకటించి అన్ని పార్టీలు చిత్తశుద్ధి చాటుకోవాలని కోరాడు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, నాయకులందరూ ఐక్యంగా ఉంటే రాజ్యాధికారం మనదేనని తెలిపాడు. అంబేద్కర్ ఆశయ సాధన సంఘం చేపట్టే కార్యక్రమాలకు మా మద్దతు ఎల్లవేళలా ఉంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ ఆశయ సాధన సంఘం నాయకులు నత్తి విజయ్, రామగల్ల చంటి, నరసింగరావు, రాపోలు వెంకటయ్య, రాజేష్, ఈతకోట గోపాలకృష్ణ, బండారు సాయి, బొల్లం శశి, కంచి సతీష్, బెక్కం శివ, కారు డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు యేసు రాజు, జై భీమ్ అజయ్, తదితరులు పాల్గొన్నారు.

- కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత

**కీసర, జులై 10 (యదార్థవాది) :** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని రెండవ వార్డు నివాసి ఎ. కన్నయ్య గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ప్రవేటు హాస్పిటల్లో ట్రీట్మెంట్ చేసుకోగా ఈ విషయం తెలుసుకొన్న దమ్మాయిగూడ మున్సిపాలిటీ రెండవ కౌన్సిలర్ నాగయపల్లి సుజాత సీఎం రిలీఫ్ ఫండ్‌కు అప్లై చేయగా తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి ఆదేశానుసారం ఆదివారం స్థానిక కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత శ్రీనివాస్ చేతుల మీదుగా లబ్దిదారునికి రూ.95 వేల చెక్కు ను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ పట్టణ అధికార ప్రతినిధి నాగాయపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అత్యవసరం అయితేనే బైటికి రండి



**కీసర, జులై 10 (యదార్థవాది) :** నాగారం పురపాలక సంఘం మున్సిపల్ చైర్మన్ చంద్రారెడ్డి మాట్లాడుతూ గత మూడు రోజులు భారీగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో మాత్రమే తప్ప ఇండ్ల నుండి బైటికి రావాలని, శిథిలావస్థకు చేరిన ఇండ్లకు దూరంగా ఉండాలని తెలియజేస్తూ, ఏ లాంటి సమస్య ఉన్న మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరుచున్నాము. అదేవిధంగా తుప్పు పట్టిన స్తంభాలు, ఇనుప స్తంభాలు ఎక్కడైనా ఉన్నచో మాకు సమాచారం ఇవ్వవలసినదిగా కోరుతూ ఈ మూడు రోజులు భారీ వర్షాలు ఉన్న కారణంగా ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాల్సిందిగా కోరనైనది.

## రేణుక ఎల్లమ్మను దర్శించుకున్న అందెల



**బాలాపూర్, జులై 10 (యదార్థవాది) :** మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ జిల్లెలగూడలో సత్య సాయి నగర్ కాలనీలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారిని మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ దర్శించుకున్నారు. ఆయన బోనాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ ప్రజానీకానికి నియంత పాలన నుంచి విముక్తి కల్పించాలని, రామరాజ్యం వచ్చి ప్రజలందరికీ సంక్షేమ ఫలాలు అందేలా చల్లగా చూడాలని అమ్మవారిని కోరుకున్నట్లుగా అందెల శ్రీరాములు తెలిపారు. ఈకార్యక్రమంలో మీర్ పేట కార్పొరేషన్ అధ్యక్షుడు పెండ్యాల నర్సింహా, కార్పొరేటర్లు పసునూరి భిక్షపతి చారి, ఎడ్ల మల్లేష్ ముదిరాజ్, నాయకులు శూల ప్రభాకర్, రమేష్ ముదిరాజ్, చిల్లంపల్లి రాజశేఖర్, సాయి, ప్రశాంత్ రెడ్డి, గోపినాథ్, విక్కి సాగర్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## చెంగిచెర్లలో జులై 31న బోనాలు



**మేడిపల్లి, జులై 10 (యదార్థవాది) :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచెర్ల గ్రామంలో బోనాల పండగను జులై 31న జరుపుకోవాలని చెంగిచెర్ల గ్రామ పెద్దలు కార్పొరేటర్లు కొత్త చందర్ గౌడ్ బింగి జంగయ్య యాదవ్, సీనియర్ నాయకులు కొత్త రవి గౌడ్, కుర్రీ శివశంకర్ తదితరులు నిర్ణయించారు. ఈ సందర్భంగా పలువురు పెద్దలు మాట్లాడుతూ ఈ నెల 31న జరగబోయే బోనాల పండగను అందరు అన్ని రకాలు జాగ్రత్తలు పాటిస్తూ బోనాల పండగను జరుపుకోవాలని గ్రామ పెద్దలు సూచించారు.

## ఘనంగా గంగమ్మ జాతర

- హాజరైన తెలంగాణ బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు అంజి యాదవ్



**అనంతగిరి, జులై 10 (యదార్థవాది) :** మండల కేంద్రంలో ఘనంగా గంగమ్మ జాతర వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా తెలంగాణ బీసీ సంఘ రాష్ట్ర అధ్యక్షులు మల్లేబోయిన అంజి యాదవ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో గ్రామ దేవతలను పూజించుకోవడం ఆ గ్రామాలలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉంటారని తెలిపారు. వర్షాలు మంచిగా పడి పంటలు బాగా పండాలని ప్రజలందరూ సంతోషాలతో ఉండాలని ప్రజలు ఎంతో ఘనంగా గంగమ్మ జాతరలో నిర్వహిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో అనంతగిరి గ్రామ సర్పంచ్ వేనపల్లి వెంకటేశ్వరరావు ఈదుల కృష్ణయ్య దేగ కొండయ్య కత్తి మాల వెంకన్న వాడ కొప్పుల నవీన్ గంధం లింగయ్య మహేష్ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజ్ఞప్తి



**సిరిసిల్ల, జూలై10 (యదార్థవాది):** రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలో గల మిడ్ మానేరు రిజర్వాయర్‌కు శ్రీరామ్ సాగర ప్రాజెక్టు నుండి వరద కాలువ (ఎఫ్ఎఫ్‌సి) ద్వారా పదివేల క్యూసెక్కులకు నీరు విడుదల పెంచబడిన నేపథ్యంలో వరద కాలువ చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## మునిసిపల్ కార్మికుల సమ్మెకు ఆర్‌పిఐ మద్దతు



**తిరుపతి, జూలై 10 (యదార్థవాది):** మునిసిపల్ కార్మికుల సమ్మెకు రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా మద్దతు తెలియ జేస్తున్నదని పార్టీ తిరుపతి జిల్లా అధ్యక్షులు తెలిపారు. ఆంధ్రప్రదేలో మున్సిపల్ కార్మికులు ముఖ్యంగా పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారానికి నోచుకో కుండా ఉన్న హెల్త్ అలవెన్స్ బకాయిలు, సుప్రీంకోర్టు తీర్పు మేరకు సమాన పనికి, సమాన వేతనం ఇవ్వడంలో రాష్ట్రప్రభుత్వం జాప్యం చేస్తున్నది. పట్టణాలు, గ్రామపంచాయతీలు, ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఉన్నత కులాలు, వర్గాలు చేయని పనిని ఈవేళ దళిత, ఆదివాసీలు, మలమూత్రాల సైతం ఎత్తిపోస్తూ తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పట్టణాల అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్న విషయం తెలిసిందే మున్సిపల్ కార్మికుల జే.ఏ.సీ. కార్మిక నాయకులతో ప్రభుత్వం చర్చలు జరిపి పారిశుద్ధ్య కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా ద్వారా డిమాండ్ చేస్తున్నాము. ఈ నెల 11వ తేదీ నుంచి మున్సిపల్ కార్మికులు తలపెట్టిన నిరవధిక సమ్మెలో ప్రత్యక్షంగా పాల్గొంటామని తెలియజేసారు.

## భారీ వర్షాల కారణంగా కంట్రోల్ రూం ఏర్పాటు

**ములుగు జిల్లా కలెక్టర్ కృష్ణ ఆదిత్య**



**ములుగు, జూలై 10 (యదార్థవాది)** ములుగు జిల్లాలో అతి భారి వర్షాలు కురుస్తున్నందున కలెక్టరేట్ లో కంట్రోల్ రూం ఏర్పాటు చేసినట్టు జిల్లా కలెక్టర్ యస్. క్రిష్ణ ఆదిత్య ఒక ప్రకటన లో తెలిపారు. జిల్లా ప్రజలందరూ ఈ వర్షా కాలం లో జాగ్రత్తలు పాటిస్తూ వరదల పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. అత్యవసర పరిస్థితుల్లో జిల్లాలో కంట్రోల్ రూమ్ నెంబర్ 1800 425 0520ను సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటన లో తెలిపారు.

## హ్యాట్సాఫ్ ములుగు ఏఎస్పీ



**ములుగు, జూలై 10 (యదార్థవాది):** భారీ వర్షాల కారణంగా ఆదివారం ములుగు జిల్లాలో తాడ్వాయి- మేడారం రహదారిపై పెద్ద వృక్షం పడిపోయి రాకపోకలకు అంతరాయం ఏర్పడడంతో ములుగు ఏఎస్పీ సుధీర్ కేకన్ సంఘటన స్థలాన్ని పరిశీలించి స్వయంగా గొడ్డలితో చెట్టును తొలగించి లైన్ క్లియర్ చేయడం జరిగింది. తదనంతరం మేడారం పోయే వాహనాలను నిలిపివేయాలని వాహనదారులకు సూచన చేశారు.భారీ వర్షాల కారణంగా జంపన్న వాగు ఉధృతంగా ప్రవహిస్తుందని మేడారం కు వచ్చే భక్తులు వర్షాలు తగ్గుముఖం పట్టిన తర్వాత రావలసిందిగా కోరారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**బోయినిపల్లి ఎస్సై అభిలాష్**



**బోయినిపల్లి, జూలై10 (యదార్థవాది):** గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా,మరో రెండు, మూడు రోజులు వర్షం తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉన్న నేపథ్యంలో కావున బోయినిపల్లి మండల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ప్రజలు రైతులు,విద్యుత్ స్తంభాలు, తెగిన వైర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు, లోతట్టు ప్రాంతాలు, వాగులు, ఒర్రెలు, నీటి ప్రవాహక ప్రాంతాలకు వెళ్లకుండా తగు జాగ్రత్తలు తీసుకొని ఒకరికొకరు సహాయంగా సురక్షితంగా ఉండాలని, అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయరాదని, ఏవేని అత్యవసర / ప్రమాద పరిస్థితుల్లో 100 నెంబర్ కు డయల్ చేయాలని, లేదా 9440900976 నెంబర్ కు కాల్ చేసి సమాచారం అందించాలని బోయినిపల్లి ఎస్సై అభిలాష్ మండల ప్రజలకు సూచించారు.

### గజ్వేల్‌లో మోడీ పోటీ చేసినా

# డిపాజిట్లు దక్కవు

- కులాలు మతాల పేరిట చిచ్చు పెడుతున్న ప్రధాని మోడీ
- ఆస్తులు కాపాడుకునేందుకే బిజెపి పంచన చేరిన ఈటల
- గజ్వేల్ అభివృద్ధి భారతదేశానికే ఆదర్శం



**గజ్వేల్, జులై 10(యదార్థవాది):** కులాలు మతాల పేరిట దేశంలో చిచ్చు పెడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఒరగబెట్టిందేమీ లేదని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి విమర్శించారు. ఆది వారం గజ్వేల్‌లో సీఎం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాదులో ఆర్భాటంగా నిర్వహించిన సభలో సొంత డబ్బా కొట్టు కోవడం తప్ప రాష్ట్ర ప్రజలకు ఏ మేర ప్రయోజనం చేకూర్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. మూడు రోజులుగా బిజెపి యంత్రాంగం మొత్తం హైదరాబాద్లో ఉండి హైదరాబాద్ నీళ్లు త్రాగి హైదరాబాద్ సభలో తెలంగాణకు ఏమి చేశారో చెప్పకుండనే సొంత డబ్బా కొట్టుకుని ప్రధాని నరేంద్ర మోడీ ముఖాన్ని చాటేసారన్నారు, తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఒరగబెట్టింది ఏమీలేదని విమర్శించారు. బిజెపి నాయకులు తెలంగాణ రాష్ట్రంలో ఏ ముఖం పెట్టుకుని తిరుగుతారో తెలంగాణ ప్రజలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏమి చేసిందో చెప్పి ఏం ముఖం పెట్టుకొని బిజెపి నాయకులు తెలంగాణలో ఓట్లు అడుగుతారో బిజెపి నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను చూస్తే జాలేస్తోందని, హుజురాబాద్‌లో ఇక ఆటలు సాగమని తెలుసుకున్న ఆయన గజ్వేల్ వైపు చూస్తున్నట్లు ఎద్దేవా చేశారు. గజ్వేల్ లో కాదు మరో సారి హుజూరాబాద్ లో గెలిచి నీ ఉనికిని చాటుకో అని బీజేపీ నాయకుడు ఈటెల రాజేందర్ ను వంటేరు ప్రతాప్ రెడ్డి సవాల్ చేశారు. గజ్వేల్ లో నువ్వు కాదు కదా ప్రధాని నరేంద్ర మోడీ, మీ నాయకుడు అమిత్ షా, నడ్డ వచ్చిన ఇక్కడ ఓటమి తప్పదనీ వంటేరు ప్రతాప్ రెడ్డి ఎద్దేవాచేశారు. నిన్న ఈటెల రాజేందర్ గజ్వేల్ నుండి కేసీఆర్ పై పోటీ చేస్తానని ప్రకటించడంతో ఈటెల పై మండి పడ్డారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ గజ్వేల్ ప్రజలు చైతన్యం కలిగిన వారనీ, అభివృద్ధి చేసే కేసీఆర్ వెంటే ఇక్కడి ప్రజలు ఉంటారనీ అన్నారు. టీఆర్ఎస్ కండువా వేసుకున్న ఒక సామాన్య కార్యకర్తను కూడా నువ్వు ఓడించ గలవా అని ఈటల రాజేందర్ ని ప్రశ్నించారు. ఆస్తులను కాపాడుకునేందుకు బీజేపీ పంచన చేరి బిజెపి కండువా వేసుకొని డ్రామాలు ఆడుతున్నావని అన్నారు. గజ్వేల్ ప్రాంత ప్రభుత్వ ఆస్తులపై కన్నేసిన ఆయన దోచుకునేందుకు రంగం సిద్ధం చేసుకున్నట్లు ఆరోపించారు. కమ్యూనిస్టు పేరుతో వెలగబెట్టిన ఆయన మతతత్వ బిజెపితో కుమ్మక్కైనట్లు స్పష్టం చేశారు. కమ్యూనిస్టు భావజాలం కలిగిన ఈటెల రాజేందర్ బిజెపిలో చేరడం సిగ్గుచేటు కాగా, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను అణగ దొక్కుతున్న బిజెపితో జట్టు కట్టిన ఆయన రాష్ట్ర ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## లాలూ ప్రసాద్ ఆరోగ్యం కోసం అలిపిరిలో పూజలు



**తిరుపతి జూలై 10(యదార్థవాది):** బీహార్ మాజీ ముఖ్యమంత్రి, రాష్ట్రీయ జనతా దళ్ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ ఇటీవల ఇంట్లో మెట్లపై నుంచి కిందపడిన సమయంలో మూడు చోట్ల గాయాలయ్యాయి ఈ క్రమంలో ఢిల్లీ ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నందున వారు త్వరగా సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకోవాలని అఖిల భారత యాదవ మహాసభ ఆధ్వర్యంలో అలిపిరి పాదాల మండపం వద్ద కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు చేపట్టారు,ఈ సందర్భంగా ఆ సంఘం జాతీయ కోఆర్డినేటర్ వైఎస్ యాదవ్ మాట్లాడుతూ లాలూ ప్రసాద్ యాదవ్ నష్టాల్లో ఉన్న భారతీయ రైల్వే వ్యవస్థని ఛార్జీలు పెంచకుండానే లాభాల్లో విజయవంతంగా నడిపించారని గుర్తు చేశారు. అణగారిన వర్గాలకు మేలు చేయాలన్న ఆయన సంకల్పమే. ఆయనకు రాజకీయ శత్రువులను తెచ్చి పెట్టిందని పేర్కొన్నారు. అవినీతి ఆరోపణలు చేసి ఆయన్ని జైల్లో పెట్టినప్పటికీ, తన సిద్ధాంతాన్ని పక్కన పెట్టకుండా, అధికార పక్షంతో రాజీపడకుండా ప్రజల కోసం నిలిచారన్నారు. 72 సంవత్సరాల లాలూ ప్రసాద్ యాదవ్ సంపూర్ణ ఆరోగ్యంతో ఎయిమ్స్ ఆసుపత్రి నుండి బయటకు రావాలని తిరుమల శ్రీవారిని వేడుకున్నారు, ఈ కార్యక్రమంలో వీర్ల శ్రీరాములు యాదవ్, జ్ఞానేశ్వరి యాదవ్, అంగడాల పూర్ణచంద్రరావు యాదవ్, బొట్ల రామారావ యాదవ్, డాక్టరు ఉమాపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి కూలిన ఇండ్లు

**వేల్పూర్, 10 జులై (యదార్థవాది):** వేల్పూరు మండల కేంద్రంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీవర్షాలకు అంక్సాపూర్ సర్పంచ్ ఎడ్ల రాజేశ్వర్, ఉప సర్పంచ్ రిక్కామధు, బాధితుల నుపరిశీలించి వేల్పూర్ గ్రామంలో ఏనుగు తీగేల రాధమోహన్ సర్పంచ్ కూలిన ఇండ్లను పరిశీలించి ధైర్యం చెప్పారు ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.పూరి పెంకుటి ఇల్లు వర్ష దాటికి కూలిందని నివాసముకు వీలు లేకుండా కూలిపోయ్యిందని బాధితులు చెడిమెల మారుతి, మాధవికుటుంబం ఆవేదన వ్యక్త చేస్తు తెలిపారు. ఇదే మండలంలోని వేల్పూర్ గ్రామంలోని ముదిరాజ్ సుంకరి గంగాధర్,అమూర్తా కుటుంబానికి చెందిన పెంకుటి ఇల్లు ఇట్టి భారీ వార్షానికి కుప్పకూలింది బాధిత కుటుంబాలు బోరున విలపించారు రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఇల్లు కోల్పోయిన బాధితులు ఈ రెండు కుటుంబాలు అంక్సాపూర్ చెడిమల మాధవి.. వేల్పూర్ మేదరి వాడలోని సుంకరి అమృత మాట్లాడుతూ అంక్సాపూర్ నందు 3-58 నెంబరు గల పెంకుటిల్లు వర్ష తాకిడికి ఉదయం ఎవరు లేని సమయంలోకూలిందని తము కూలి నాలి చేసుకుంటూ బ్రతుకుతున్న మని మాకు ఇల్లు పునర్ నిర్మాణంలేదామరమ్మతులు చేయుటకు ఆర్థికంగా తినడానికి లేక ఇబ్బందులతో కడు పేదల మని అన్నారు ఇప్పుడు రెండు కుటుంబాలురోడ్డుపాలుఅయ్యామని వారు ఆవేదన వ్యక్తం చేశారు.రాత్రి వేళలో నివసించుటకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం సహాయం చేయాలని బాధితులు మాధవి, సుంకరి అమృత ఈ రెండు కుటుంబాలు సహాయం చేయాలని కోరారు. ఇట్టి కార్యక్రమాన్ని ప్రత్యేకంగా పరిశీలించిన తాసిల్దార్ రాజేందర్ సర్పంచ్



రాజేశ్వర్ రెడ్డి సర్పంచి తీగల రాధామోహన్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి పంచనామా నిర్వహించారు.




## పట్లోళ్ల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం




**మణికొండ, 10 జూలై (యదార్థవాది):** రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ మున్సిపాలిటీ పరిధిలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో కృషి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు టీఆర్ఎస్ మణికొండ మున్సిపాలిటీ మహిళా విభాగం అధ్యక్షురాలు పట్లోళ్ల రూపరెడ్డి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.మెడి కవర్ ఆస్పత్రి వైద్యుల సహకారంతో స్థానికులకు ఆర్థోపెడిక్ ఆప్తమాలజిస్ట్ జనరల్ ఫిజీషియన్ తదితర వాటికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి రోగ నివారణ సమస్యల కొరకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు.రూపరెడ్డి మాట్లాడుతూ వైద్య శిబిరానికి అపూర్వ స్పందన లభించిందన్నారు.ఈ కార్యక్రమంలో శివరామకృష్ణ మణికొండ మున్సిపాలిటీ మహిళా ప్రధానకార్యదర్శి డాక్టర్ ప్రభావతి టీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగళ్ళ ధనరాజ్ రాఘవరెడ్డి గీత సంధ్య వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చెస్‌లో ప్రథమ బహుమతి పొందిన సహస్ర

**సహస్ర ను అభినందించిన ఆల్ఫోర్స్ యాజమాన్యం**



**వేములవాడ, జూలై10(యదార్థవాది):** కరీంనగర్ పట్టణంలో జూలై 9 న వైశ్య భవన్‌లో మాస్ట్రో చెస్ అకాడమీ స్కూల్ అధ్వర్యంలో చిల్డ్రన్ ఛాంపియన్ టోర్నమెంట్ నిర్వహించినారు. టోర్నమెంట్ లో ఆల్ఫోర్స్ విద్యార్థిని జనగామ సహస్ర అండర్ 13కేటగిరిలో మొదటి బహుమతి మెమోంటోతో పాటు వెయ్యి రూపాయల నగదు బహుమతిని గెలుపొం దారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ ఏసిపి విజయ్ కుమార్ చేతుల మీదుగా మెమోంటోతో పాటు నగదు వేయి రూపాయలను జనగామ సహస్ర అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రాజేంద్రప్రసాద్, పి.ఈ.టి.వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడలో ఘనంగా బక్రీద్ పండుగ



**వేములవాడ, జూలై10(యదార్థవాది):** త్యాగానికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండుగను వేములవాడలో ముస్లింలు ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈద్గాలో అన్ని ఏర్పాట్లు చేపట్టినా, ఎడ తెరపి లేకుండా కురుస్తున్న వర్షం కారణంగా మసీదుల్లోనే ప్రత్యేక ప్రార్థనలు చేపట్టారు. అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని శుభాకాం క్షలు తెలుపుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగ కుండా పట్టణ సీఐ వెంకటేష్ అధ్వర్యంలో పోలీసులు పటిష్టమైన బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం కమిటీ అధ్యక్షులు ముహమ్మద్ అక్రం,కో ఆప్షన్ సభ్యులు షేక్ బాబున్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ పీర్ మొహమ్మద్, మసీద్ కమిటీ అధ్యక్షులు షేక్ ఇమాం, అబ్దుల్ రజాక్,మొహమ్మద్ బషీర్, సర్వర్ పాషా, అజ్మత్ అలీ, ముస్లిం నాయకులు అంజాద్ పాషా, సయ్యద్ గాలిబ్, షేక్ షరీఫ్, ఇంతియాజ్, మహమ్మద్ రఫిక్, అన్వర్, ఇలియాస్,మత పెద్దలు పాల్గొన్నారు.

## శ్రీ విట్టలేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు



**రుద్రూర్, జూలై10 (యదార్థవాది):** ఆషాడ తొలి ఏకాదశిని పురస్కరించుకొని రుద్రూర్ మండల కేంద్రంలో గల శ్రీ విట్టలేశ్వర ఆలయంలో ఆదివారం ఉదయం 5:30 నిమిషాలకు స్వామివారికి గణపతి అతర్వశీర్ష అభిషేకము, రుద్రాభిషేకము, శ్రీ సూక్తము, మన్య సూక్తము, నీలా సూక్తము, రుక్మిణి అమ్మవారికి దుర్గా సప్తశతి పారా యణం జరిగింది. లోక కళ్యాణం, పాడిపంటలు, పశువస్తుర, ధన కనక వస్తువనాలు పెరగాలని, కరోనా వ్యాధి అంతం కావాలని ఈ ఆషాడ మాసం నెల రోజులు స్వామివారికి అభిషేకం లోక కళ్యాణం చేయడం జరిగింది. యావత్ రాష్ట్రము సుదీక్షంగా ఉండాలని ఈ కార్యక్రమము జరుపుతున్నామని ఆలయ ప్రధాన అర్చకులు కులకర్ణి రామ శర్మ తెలియజేశారు. తొలి ఏకాదశి సందర్భంగా ఆలయం భక్తులతో కిట కిటలాడింది. స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్నారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY - Cell: 9491330519 / 7382765666
TEL TEL NO. 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502103. PUBLISHED FROM : HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.